జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
మంగళవారం,
18-03-2025
9

# విద్యార్థులకు విజయం పట్ల విశ్వాసం కల్పించాలి

## అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి. నరేందర్ రెడ్డి.. ఆనందోత్సాహాల నడుమ అల్ఫోర్స్ హై స్కూల్ వార్షికోత్సవ వేడుకలు

**వర్దన్నపేట,17మార్చి,టైమ్స్ ఆఫ్ వార్త:**
విద్యార్థులకు విజయం పట్ల విశ్వాసం కల్పించాలని, విజయానికి కావలసిన వనరులను కల్పించి వారిని సమాజంలో మందంజలో నిలపవలసిన బాధ్యత తల్లిదండ్రుల మీద ఉందని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి అన్నారు. సోమవారం వర్ధన్నపేట మండల కేంద్రంలోని అల్ఫోర్స్ హై స్కూల్ (సిబిఎస్ఇ) వార్షికోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి హాజరై, మాట్లాడారు. ప్రారంభానికి ముందు పాఠశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సరస్వతి విగ్రహానికి పూలమాల వేసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని వేడుకగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు ఉపాధ్యాయులు అన్ని రకాల చేయూతనిస్తారని, ఆ చేయూతను విద్యార్థులు సక్రమంగా వినియోగించుకున్నట్లయితే విజయ పరంపరను అనుభవిస్తారని, అత్యుత్తమ స్థానాలలో స్థిరపడేదందుకు అవకాశాలు మెరుగ్గా ఉంటాయని అన్నారు. అల్ఫోర్స్ విద్యాసంస్థల్లో విద్యార్థులకు అన్ని రకాలుగా తోడ్పాటు అందించడంతోపాటు కావలసిన వనరులను సైతం సమకూర్చి వారికి అందించి అగ్రగామిగా నిలుపుతూ ఉండడం చాలా హర్షదాయకమని చెప్పారు. విద్యాసంస్థల్లో ఉపాధ్యాయులు బోధిస్తున్న విధానాలు చాలా గొప్పవని చెప్పడంలో ఎటువంటి సందేహం లేదన్నారు. విద్యార్థులు వార్షిక ప్రణాళికలో రూపొందించిన విషయాలను తప్పనిసరిగా నేర్చుకొని విషయాలలో పట్టు సాధించాలని సూచించారు. వార్షిక ప్రణాళిక భాగంగా విద్యార్థులు నిర్వహించిన వివిధ ప్రతిభ పాటవ పోటీలలో, పరీక్షలలో విజయం సాధించిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు ప్రదర్శించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు, నాటికలు స్ఫూర్తిదాయకంగా నిలిచాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.












## కార్మికుడికి రావలసిన గ్రాడ్యుయేట్ ఇప్పించిన

### -బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్

**టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి**



కూకట్ పల్లి నియోజకవర్గం ప్రశాంత్ నగర్ ఇండస్ట్రీ ఏరియాలో "క్వాలిటీ ఇంజనీరింగ్ కంపెనీ" లో బాబర్ సింగ్ యాదవ్ అనే కార్మికుడు గత కొన్ని సంవత్సరాల నుంచి పనిచేసేవారు, కొన్ని అనివార్య కారణాలవల్ల క్వాలిటీ ఇంజనీరింగ్ కంపెనీలో మానేయడం జరిగింది... బాబర్ సింగ్ యాదవ్ అనే కార్మికుడికి గ్రాడ్యుయేట్ 50,000/- వేల రూపాయలు రావాల్సి ఉండగా అవి ఇవ్వకపో వడంతో పలుమార్లు కంపెనీ యజమాన్యాన్ని అడిగి అడిగి విసుగు చెందిన కార్మికుడు తనకు తెలిసిన కార్మికుల ద్వారా బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్ గురించి తెలుసుకొని తన ఆఫీస్ వద్దకు వచ్చి తనకు జరిగిన అన్యాయం గురించి వివరించారు.. వెంటనే స్పందించిన కార్మిక నాయకుడు రవిసింగ్ హుటాహుటిన కంపెనీ వద్దకు బయలుదేరి కంపెనీ యజమాన్యంతో పలుమార్లు చర్చించి కార్మికుడు బాబర్ సింగ్ యాదవ్ కు రావలసిన గ్రాడ్యుయేట్ 50,000/- వేల రూపాయలు ఇప్పించడం జరిగింది...కార్మికుడు బాబర్ సింగ్ యాదవ్, మాట్లాడుతూ నాకు న్యాయం చేసిన కార్మిక నాయకుడు రవిసింగ్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు..ఈ కార్యక్రమం లో అనిల్, జగన్, సుదర్శన్, తదితరులు పాల్గొన్నారు..

## సత్యవతి దశదినకర్మలో పాల్గొన్న జనసేన నాయకుడు ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్

**టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి**



కూకట్ పల్లి నియోజకవర్గం కేపీహెచ్ బి కాలనీ 3వ ఫేస్ రోడ్డులో గల రేకపల్లి నాగేశ్వరరావు ఇంటి వద్ద జరిగిన వారి తల్లి సత్యవతి దశదినకర్మ కార్యక్రమమునకు కూకట్ పల్లి నియోజకవర్గ జనసేన పార్టీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్ పాల్గొని చిత్రపటమునకు పూలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కూకట్పల్లి నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు కొల్లా శంకర్ , కలిగినీడి ప్రసాద్ ,పులగం సుబ్బు, బండారు రమేష్ , సత్య నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## అల్లాపూర్‌లో ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఇంచార్జి బండి రమేష్..

**టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి**



రంజాన్ పండుగను పురస్కరించుకొని అల్లాపూర్ కు చెందిన షేక్ ఇమ్రాన్ అల్లాపూర్ లో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ ముఖ్యఅతిథిగా హాజరై ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గం బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## ఇంకెంత మంది సామాన్యులు మోసపోయాక ప్రభుత్వ భూములను కాపాడుతారు..

### ప్రజావాణిలో సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ఉమా మహేష్...

**టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి**

మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కలెక్టరేట్లో జరిగిన ప్రజావాణిలో నేడు సిపిఐ నియోజకవర్గ బృందం కలెక్టర్ గౌతమ్ పొట్రు ని కలిసి గాజులరామారంలో కుత్బుల్లాపూర్ మండలంలో జరుగుతున్న ప్రభుత్వ భూముల కబ్జాల గురించి వివరించి గత ప్రభుత్వ హాయంలో వందలాది ఎకరాల ప్రభుత్వ భూమి కబ్జా అయిందని స్వయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఆ కబ్జాల నుండి ప్రభుత్వ భూములను కాపాడుతానని చెప్పి అధికారంలోకి వచ్చి సంవత్సరన్నర అయినప్పటికీ గాజులరామారంలో జరిగిన కబ్జాల పైన ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం వల్ల తిరిగి సర్వేనెంబర్ 307, 326 342, 329 లలో భూకబ్జాలు మొదలయ్యాయని వీటి వల్ల సామాన్య ప్రజలు మోసపోతున్నారని దీనికి కారణం రెవెన్యూ అధికారులు చూసి చూడనట్లు



వ్యవహరించడం వల్లే ఈ కబ్జాలు నేటికీ కొనసాగుతున్నాయని, కబ్జాలను అరికట్టాలంటే ముందుగా కబ్జాదారుల పైన క్రిమినల్ చర్యలు తీసుకొని, ప్రభుత్వ భూములను కాపాడడానికి చుట్టు ఫెన్సింగ్ వేయాలని కలెక్టర్ ని కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఒకవేళ కబ్జాలను అరికట్ట లేకపోతే కాంగ్రెస్ ప్రభుత్వం భూమిలేని వాళ్లకు భూమి ఇస్తానని హామీ ఇచ్చిన మేరకు మేం పేద ప్రజలను డబ్బు లేని వారిని సమీకరించి కలెక్టర్ కి వారి వివరాలను ఇస్తామని వాళ్లకైనా ప్రభుత్వ భూమిని కేటాయిస్తే ఈ ప్రభుత్వానికి మంచి పేరు వస్తుందని, అదేవిధంగా పేద ప్రజలు కూడా సంతోషపడతారని కావున దీనిపైన ఏదో ఒక రకమైనటువంటి చర్యలు కచ్చితంగా తీసుకోవాలని వారు కలెక్టర్ ని డిమాండ్ చేయడం జరిగింది. ప్రభుత్వ భూములను కాపాడేంతవరకు సిపిఐ పోరాటాలు నిర్వహిస్తుందన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కచ్చితంగా ఆ ప్రభుత్వ భూముల సంరక్షణ కోసం అతి త్వరలో చర్యలు తీసుకుంటామని,చుట్టూ ఫెన్సింగ్ వేస్తామని అవి కచ్చితంగా ప్రభుత్వం ఆధీనంలో ఉంటాయని అనవసరంగా ప్రజలు కబ్జాదారుల మాటలు విని లక్షలు ఇచ్చి స్థలాలు తీసుకొని మోసపోవద్దని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు స్వామి, మండల సహాయ కార్యదర్శి నరసింహా రెడ్డి, కోశాధికారి సదానంద్, ప్రజానాట్య మండలి అధ్యక్షుడు బాబు, సిపిఐ నాయకులు ఇమామ్, జంబులు పాల్గొన్నారు.

## పరిసరాల పరిశుభ్రత పై అవగాహన

### ర్యాలీలో పాల్గొన్న కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్

**టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి**




ప్రతిఒక్కరు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుతూ చెత్తను రోడ్లపై వేయకూడదని సూచిస్తూ 124 ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఎల్లమ్మబండలో డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ జి.ఎచ్.ఎం.సి శానిటేషన్ ఆఫీసర్ శ్రీనివాస్ రావు (డి వై ఈ ఈ ఎస్ డబ్ల్యూ ఏం) పారిశుధ్య సిబ్బంది తో కలిసి ర్యాలీ నిర్వహించి అవగాహన కల్పించడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ప్రజలందరూ వారి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. వారానికి ఒకసారైనా తనిఖీచేసుకుని మీ ఇంటి పరిసరాలలో ఉన్న నీటి నిల్వలను తొలగించాలన్నారు. ముఖ్యంగా చెత్తను వీధుల్లోనూ, కాలువలోను చెరువుల్లోనూ వేయ కుండా తడి చెత్త పొడి చెత్త వేరు చేసి చెత్త సేకరించే ఆటోలలో మాత్రమే వేయాలని సూచించారు. పారిశుధ్య కార్మికులకు సహకరించి, మీ ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకుని రోగాల బారిన పడకుండా చూసుకోవాలని తెలియచేసారు. ఈ కార్యక్రమంలో యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్, పాండుగౌడ్, గుడ్ల శ్రీనివాస్, షౌకత్ అలీ మున్నా, సయ్యద్, అగ్రవాసు, కైసర్, ఇస్మాయిల్, పోశెట్టిగౌడ్, వాలి నాగేశ్వరరావు, మహేష్, ఖలీమ్, రసూల్, రాజ్యలక్ష్మి, సౌందర్య, పుట్టం దేవి, జి.ఎచ్.ఎం.సి అధికారులు శానిటేషన్ సూపర్వైజర్ మనోహర్ రెడ్డి, ఎస్.ఆర్.పి నాయక్, మల్లేష్, వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కూకట్ పల్లి బస్ డిపో కొత్త డిప్యూటీ రీజనల్ మేనేజర్ గా అపర్ణ కళ్యాణి.

### బదిలీ పై వెళ్లిన డిప్యూటీ ఆరేం కవితా రూపాల..

**టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి**

కూకట్ పల్లి డివిజన్ బస్ డిపో లో పనిచేస్తున్నటువంటి డిప్యూటీ ఆరేం కవితా రూపాల, బదిలీ పై ఆర్టీసీ బస్ భవన్ కు వెళుతున్నారు. ఆర్టీసీ బస్ భవన్ నుండి బదిలీ పై కొత్తగా విచ్చేసిన అపర్ణ కళ్యాణి కూకట్ పల్లి బస్ డిపో డిప్యూటీ రీజనల్ మేనేజర్ గా భాద్యతలు స్వీకరించారు..



## ఓయూలో ఆంక్షలు అప్రజాస్వామికం

(మొదటి పేజీ తరువాయి)..

తొకాలనే కుట్ర జరుగుతున్నదని అనుమానం వ్యక్తంచేశారు. విద్యార్థులు, యువత ఆత్మగౌరవాన్ని దెబ్బతీయడాన్ని బీఆర్ఎస్ ఎప్పటికీ సహించబోదని ఆయన హెచ్చరించారు. పత్రికా స్వేచ్ఛ, భావ ప్రకటన స్వేచ్ఛపై కాంగ్రెస్ పార్టీ ద్వంద్వ వైఖరి అవలంబిస్తున్నదని మాజీ మంత్రి హరీశ్‌రావు విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ అధినేత రాహుల్‌గాంధీ భావప్రకటనా స్వేచ్ఛకు ప్రాముఖ్యత ఇవ్వాలని చెప్తుండగా, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అందుకు విరుద్ధంగా జర్నలిస్టులను అరెస్టు చేసిందని సోమవారం ఒకప్రకటనలో మండిపడ్డారు. వరంగల్ సభలో సీఎం రేవంత్‌రెడ్డి చేసిన అమానుష వ్యాఖ్యలు.. ప్రజాస్వామ్యం, భావప్రకటనా స్వేచ్ఛ పట్ల ఆయనకు సదాభిప్రాయం లేనట్టుగా ఉన్నదని ఆక్షేపించారు. నైతికత, ప్రజాస్వామ్య విలువలపై కాంగ్రెస్ నేతలకు అంకితభావం లేదని చెప్పడానికి రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలే నిదర్శనమని ఆయన పేర్కొన్నారు. ఇది కాంగ్రెస్ పార్టీకి సిగ్గుచేటని హరీశ్‌రావు అన్నారు. ఇప్పటికైనా రేవంత్‌రెడ్డి తన వైఖరి మార్చుకోవాలని లేకుంటే తగిన మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుందని హరీశ్‌రావు అన్నారు.

## బీసీ బిల్లులకు అసెంబ్లీ ఏకగ్రీవ ఆమోదం..

అధికార పక్షం నుంచి బీర్ల ఐలయ్య, వాకిటి శ్రీనివాస్, రాజ్ ఠాకూర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ 'బీసీ రిజర్వేషన్ బిల్లుల చట్టబద్ధత కోసం జరిగే ఉద్యమానికి ఢిల్లీలో నేనే నాయకత్వం వహిస్తా. రాజకీయాలకతీతంగా బీఆర్ఎస్, బీజేపీ, ఎంఐఎం, సీపీఐ పక్షాలు బీసీ బిల్లుకు శాసనసభలో సంపూర్ణ మద్దతు ప్రకటించడం హర్షణీయం తమిళనాడు తరహాలో యావత్ తెలంగాణ ఒక్కటై కేంద్రంపై ఒత్తిడి తెద్దాం. అవసరమైతే రాజ్యాంగ సవరణకు పార్లమెంట్‌లో కొట్లాడుదాం' అని పిలుపునిచ్చారు. బీసీలకు విద్య, ఉద్యోగ, రాజకీయాల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని కోరుతూ శాసనసభలో సోమవారం ప్రభుత్వం ప్రవేశ పెట్టిన రెండు వేర్వేరు బిల్లులపై సీఎం మాట్లాడారు. ఢిల్లీలో దీన్ని పట్టాలెక్కించే బాధ్యతను నేనే తీసుకుంటానని స్పష్టం చేశారు. అందుకు బీజేపీ నేతలు సంపూర్ణ సహకారం అందించాలని కోరారు. రాష్ట్రం నుంచి కేంద్ర మంత్రులుగా ఉన్న కిషన్‌రెడ్డి, బండి సంజరులు ప్రధాని అపాయిమెంట్ ఇప్పించాలని విజ్ఞప్తి చేశారు. "రాహుల్ గాంధీని కలిసి పార్లమెంట్‌లో ఈ అంశాన్ని ప్రస్తావించాలని కోరుదాం. వారి సమయం తీసుకునే బాధ్యతను మా పార్టీ అధ్యక్షులు మహేష్ కుమార్‌గౌడ్‌కు అప్పగిస్తున్నా. అవసరమైతే రాజ్యాంగ సవరణ కోసం కొట్లాడుదాం. ఇప్పటి వరకు వంద సార్లకు పైగా రాజ్యాంగ సవరణ జరిగింది. దేశంలో కుల గణన సర్వే 1931లో జరిగింది. ఆ తర్వాత మండల్ కమిషన్ సిఫారసుల ఆధారంగా బీసీలకు 27 శాతం రిజర్వేషన్లు అమల్లోకి వచ్చాయి. బీసీ బిల్లును పార్లమెంటులో ఆమోదించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉంది. 42 శాతం రిజర్వేషన్లు సాధించే వరకు విశ్రమించేది లేదు" అని సీఎం పేర్కొన్నారు. 2017లో అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం బీసీలకు 37 శాతం రిజర్వేషన్లు కలించాలని శాసన సభ తీర్మానం చేసి గవర్నర్ ద్వారా రాష్ట్రపతికి పంపించిందని గుర్తు చేశారు. న్యాయపరమైన చిక్కులు రాకుండా ఆ తీర్మానాన్ని ఉప సంహరించుకుంటున్నామని సీఎం తెలిపారు. కామారెడ్డి డిక్లరేషన్‌కు కాంగ్రెస్ కట్టుబడి ఉంది : రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర సందర్భంగా ఇచ్చిన హామీ మేరకు తాము కామారెడ్డి బీసీ డిక్లరేషన్‌ను ప్రకటించామని సీఎం తెలిపారు. ఆ క్రమంలో ఆయా వర్గాల రిజర్వేషన్లను పెంచేందుకు కులగణన చేపట్టి విజయవంతంగా పూర్తి చేసినట్టు వివరించారు. "దేశంలోనే మొదటిసారిగా తెలంగాణలో సర్వే పారదర్శకంగా జరిగింది .రెండు దఫాల్లో చేపట్టిన సర్వేలో 3,55,50,759 మంది వివరాలు అందించారు. అందులో బీసీల సంఖ్య 56.36 శాతంగా తేలింది. సభా నాయకుడిగా అసెంబ్లీలో నేను మాట ఇస్తున్నా. సర్వేలో పొందుపరిచిన బీసీల లెక్క వందశాతం సరైంది. 2024 ఫిబ్రవరి 4న సర్వే మొదలు పెట్టి 2025 ఫిబ్రవరి 4న పూర్తి చేశాం. అందుకే ఫిబ్రవరి 4ను సోషల్ జస్టిస్‌డేగా సభ ద్వారా తీర్మానించి నిర్ణయించాం.

**PRINTED, PUBLISHED & OWNED BY** MANKALA DASU, H.NO, 3-8-289, Road No. 2 SURYODAYA COLONY , LB NAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor MANKALA DASU, RNI NO. **APTEL/2007/22828** CELL: 9705506999